ప్రభుత్వ డిగ్రీ కాలేజీలో ప్రవేశాలకు 31 వరకు అవకాశం

కేపీహెచ్‌బీకాలనీ, జూలై 26(ఆంధ్రజ్యోతి): కూకట్‌పల్లి ప్రభుత్వ డిగ్రీలో మొదటి ఏడాది ప్రవేశాల కోసం ఈనెల 31వ తేదీలోపు దోస్త్ ద్వారా ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలని, 2025-26 విద్యాసంవత్సరంలో బీఏ, బీకాం, బీఎస్సీ గ్రూపుల్లో చేరేందుకు ఇదే చివరి అవకాశం అని ప్రిన్సిపాల్ డా.కె.పద్మావతి తెలిపారు. ఈ అవకాశాన్ని కూకట్‌పల్లి పరిసర ప్రాంతాల్లోని ఇంటర్ పూర్తిచేసిన విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని ప్రిన్సిపాల్ ఓ ప్రకటనలో కోరారు.

కూకట్‌పల్లి రైతుబజార్‌లో ధరలు

కేపీహెచ్‌బీకాలనీ, జూలై 26(ఆంధ్రజ్యోతి): కూకట్‌పల్లి రైతుబజార్‌లో కూరగాయల ధరలు (కిలో రూపాయల్లో) ఇలా ఉన్నాయి. టమోటా 33, వంకాయ 18, బెండ 40, పచ్చిమిర్చి 55, బజ్జీమిర్చి 65, కాకర 23, బీర 23, క్యాబేజీ 18, బీన్స్ 60, క్యారెట్ 45, గోబీపువ్వు 30, దొండ19, చిక్కుడు 55, గోరు చిక్కుడు 35, బీట్‌రూట్ 28, క్యాప్సికం 50, ఆలుగడ్డ 23, కీర 18, కంద 28, ఉల్లి పొరక 35, ఉల్లిగడ్డ 22, చామగడ్డ 23, ముల్లంగి 6-8, చిలగడ దుంప 30, దోసకాయ 13, సొరకాయ 20, పొట్లకాయ 18, గుమ్మడికాయ 30, పచ్చిబఠాణి 40, బొప్పాయి 40, పుట్టగొడుగులు 40, ఎండుమిర్చి 160, అల్లం 100, వెల్లుల్లి 140, చింతపండు 160. పైన పేర్కొన్న ధరలు ఈ రోజు ఉదయం 9.30 గంటల వరకు అందుబాటులో ఉంటాయి.

అంత్యక్రియలకు డీవీజీ ట్రస్ట్ ఆర్థికసాయం

హైదర్‌నగర్, జూలై 26(ఆంధ్రజ్యోతి): ఆల్విన్‌కాలనీ డివిజన్ ఎల్లమ్మంబండ పీజేఆర్‌నగర్‌లో నివాసం ఉండే రాంబాయి(68), నాని(11) అనారోగ్యంతో బాధపడుతూ మృతిచెందారు. ఈ విషయంలో తెలుసుకున్న డివిజన్ కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్‌గౌడ్ తనయుడు రామకృష్ణగౌడ్ బాధిత కుటుంబాలను పరామర్శించి తమ డీవీజీ ట్రస్ట్ తరపున అంత్యక్రియల కోసం రూ.10వేల ఆర్థిక సాయం అందించారు. కార్యక్రమంలో స్థానికులు యాదగిరి, అగ్రవాసు, కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.



ఆర్మీ ఆఫీసర్స్‌ను సత్కరిస్తున్న మాల్ నిర్వాహకులు

లులు మాల్‌లో కార్గిల్ విజయోత్సవాలు

కేపీ హెచ్‌బీకాలనీ, జూలై 26(ఆంధ్రజ్యోతి): లులు మాల్‌లో కార్గిల్ విజయోత్సవాలను శనివారం ఘనంగా నిర్వహించారు. రాష్ట్ర సైనిక సంక్షేమ శాఖ డైరెక్టర్ కర్నల్ పి.రమేష్ కుమార్ హాజరై మాట్లాడారు. కార్గిల్ యుద్ధం గురించి మాల్‌కు వచ్చిన వారికి అవగాహన కల్పించడం సంతోషంగా ఉందన్నారు. అనంతరం అప్పట్లో కార్గిల్ యుద్ధంలో పాల్గొన్న విశ్రాంత అధికారులను మాల్ రీజనల్ డైరెక్టర్ అబ్దుల్ ఖదీర్ షేక్ సత్కరించారు. కార్గిల్ యుద్ధ సమయంలో అనుభవాలను ఆర్మీ అధికారులు పంచుకున్నారు. యుద్ధంలో అమరులైన వారి ఆత్మకు శాంతి చేకూరాలని కోరుతూ నివాళులర్పించారు. ఆర్మీ శక్తి సామర్థ్యాల గురించి పిల్లలు, పెద్దలు తెలుసుకునేందుకు ఏర్పాటు చేసిన ఎగ్జిబిషన్ ఆదివారం వరకు ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్మీ రిటైర్డ్ ఆఫీసర్స్ కర్నల్ శ్రీనగేష్, కెప్టెన్ చంద్రశేఖర్, వింగ్ కమాండర్ రాధాకృష్ణ, కమాండర్ అశోక్ కుమార్, లులు మాల్ ఆర్ఎం మహ్మద్ షరీఫ్, జీఎం విమేష్, మాల్ మేనేజర్ ఎడిల్ అరసన్, ఫైనాన్స్ మేనేజర్ ఫర్హాన్ తదితరులు పాల్గొన్నారు.

పోకిరీల భరతం పడుతున్న షీటీమ్స్

- డెకాయ్ ఆపరేషన్లు నిర్వహించి పలువురి అరెస్ట్
- తల్లిదండ్రుల సమక్షంలో కౌన్సెలింగ్

హైదరాబాద్ సిటీ, జూలై 26(ఆంధ్రజ్యోతి): బాలికలు మహిళలను వేధించే పోకిరీలను ఎట్టి పరిస్థితుల్లో విడిచే ప్రసక్తి లేదని, వేధింపుల బారినపడ్డ వారు నిర్భయంగా ఫిర్యాదు చేయాలని రాచకొండ సీపీ సుధీర్‌బాబు అన్నారు. రాచకొండ సీటీమ్స్, ఉమెన్ సేఫ్టీ వింగ్ ఆధ్వర్యంలో మహిళలను వేధిస్తున్న 198మందిని పట్టుకున్నారు. వారిలో పోకిరీలకు కుటుంబ సభ్యుల సమక్షంలో కౌన్సిలింగ్ నిర్వహించారు. అశ్లీల ఫొటోలు పంపుతూ యజమానిని వేధిస్తున్న వంటమాస్టర్, మెట్రోస్టేషన్‌లో పనిచేస్తున్న మహిళను వేధిస్తున్న సహోద్యోగి, ప్రేమించమంటూ సోషల్ మీడియాలో వేధింపులకు గురిచేస్తున్న యువకుడిపై పోలీసులు క్రిమినల్ కేసులు నమోదు చేశారు. అంతేకాకుండా బస్టాండ్‌లు, షాపింగ్ మాల్స్, హోటల్స్, మార్కెట్ వంటి రద్దీ ప్రాంతాల్లో డెకాయ్ ఆపరేషన్లు నిర్వహించిన షీటీమ్స్, వీరి చేష్టలను వీడియో తీసి పోకిరీలను అదుపులోకి తీసుకున్నారు. కమిషనరేట్ పరిధిలో ఈనెల 1 నుంచి 15 తేదీ వరకు షీటీమ్స్ ఆధ్వర్యంలో 73 అవగాహన కార్యక్రమలు నిర్వహించి 14,175 మందికి మహిళా హక్కులు, నేరాల పట్ల అప్రమత్తత వంటి అంశాలపై శిక్షణ అందించారు.

సైబరాబాద్ పరిధిలో..

సైబరాబాద్ షీటీమ్స్ డెకాయ్ ఆపరేషన్లలో భాగంగా బహిరంగ ప్రాం తాల్లో మహిళలను వేధిస్తున్న 36మంది పోకిరీలను అదుపులోకి తీసుకున్నారు. పోకిరీల చేష్టలను రికార్డ్ చేసిన షీటీమ్స్ వారిపై పెట్టీ కేసులు నమోదు చేశారు. అంతేకాకుండా షీటీమ్స్ ఆధ్వర్యంలో పలు ప్రాంతాల్లో 64 అవగాహన కార్యక్రమాలను నిర్వహించారు. సైబరాబాద్ కమిషనరేట్ పరిధిలో ఆపరేషన్ ముస్కాన్ 11లో భాగంగా 404 మంది చిన్నారులను కాపాడారు. వారిలో 14మంది చిన్నారులను షెల్టర్ హోమ్‌కు తరలించారు. బాలలను పనుల్లో పెట్టుకున్న 96 మందిపై కేసులు నమోదు చేశారు.

వాహనదారుల కష్టాలు తీరేదెన్నడో..?

- మూసాపేట నుంచి కైత్లాపూర్ మార్గంలో నిత్యం ట్రాఫిక్ జామ్
- రోడ్డు విస్తరణ పనులు త్వరగా పూర్తి చేయాలని వాహనదారుల విజ్ఞప్తి



మూసాపేట నుంచి కైత్లాపూర్ మార్గంలో ట్రాఫిక్ జామ్, అతికష్టం మీద రాకపోకలు

కేపీహెచ్‌బీకాలనీ, జూలై 26(ఆంధ్రజ్యోతి): మూసాపేట నుంచి కైత్లాపూర్ మార్గంలో నిత్యం ట్రాఫిక్ జామ్‌లతో వాహనదారులు నరకయాతన అనుభవిస్తున్నారు. రోడ్డు విస్తరణ పనులు జరుగుతుండటంతో సమస్య మరింత తీవ్రమైంది. రోడ్డు పనులు పూర్తయ్యే వరకు ప్రత్యామ్నాయం చూపాల్సిన కూకట్‌పల్లి ట్రాఫిక్ పోలీసులు పట్టించుకున్న పాపాన పోలేదు. దీంతో గ్రీన్‌హిల్స్ ప్రాంతంలో ఉన్న గేటెడ్ కమ్యూనిటీలు, కాలనీలు, హైరైజ్ అపార్ట్‌మెంట్స్ నివాసితులు ఆ మార్గంలో రాకపోకలు సాగించేందుకు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. వారం రోజులుగా వర్షం కురుస్తుండటంతో ఆ మార్గంలో ఉదయం, సాయంత్రం వేళల్లో సమీప ప్రాంతాల్లోని నివాసితుల కష్టాలు వర్ణనాతీతమని చెప్పవచ్చు. ఇప్పటికైనా ట్రాఫిక్ పోలీసులు ప్రత్యామ్నాయం చూపాలని, ఇంజనీరింగ్ అధికారులు రోడ్డు విస్తరణ పనుల్లో వేగం పెంచాలని వాహనదారులు, స్థానికులు కోరుతున్నారు.

జూబ్లీహిల్స్ ఉపఎన్నికల్లో సత్తా చాటాలి

- ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు



ఎర్రగడ్డ బీఆర్ఎస్ నేతలతో సమావేశమైన ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు

కూకట్‌పల్లి, జూలై 26 (ఆంధ్రజ్యోతి): వచ్చే జూబ్లీహిల్స్ ఉపఎన్నికల్లో బీఆర్ఎస్ సత్తాచాటాలని కూకట్‌పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు ఆ పార్టీ నాయకులకు పిలుపునిచ్చారు. ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో శనివారం ఆయన ఎర్రగడ్డ బీఆర్ఎస్ నాయకులతో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా కృష్ణారావు మాట్లాడుతూ... ఎమ్మెల్యే మాగంటి గోపీనాథ్ ఇటీవల మృతి చెందిన నేపథ్యంలో జూబ్లీహిల్స్ నియోజకవర్గంలో కొద్ది రోజుల్లో ఉపఎన్నికలు జరిగే అవకాశం ఉందని, మరోసారి గులాబీ జెండా ఎగురవేసేందుకు బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు ఇంటింటికీ వెళ్లి జోరుగా ప్రచారం చేయాలని కోరారు బీఆర్ఎస్ హయాంలో నగరంలో జరిగిన అభివృద్ధిని ప్రజలకు వివరించి ఓట్లు అభ్యర్థించాలని సూచించారు. కాంగ్రెస్ హయంలో ఇప్పటివరకు ఎక్కడా అభివృద్ధి పనులు చేపట్టడం లేదని ఎమ్మెల్యే కృష్ణారావు విమర్శలు గుప్పించారు. కార్యక్రమంలో ఎర్రగడ్డ బీఆర్ఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

రోడ్లపై నిలిచిన వరద నీరు తొలగింపు



రోడ్లపై నిలిచిన వరద నీటిని తొలగించే పనులను పర్యవేక్షిస్తున్న కార్పొరేటర్ నార్నె శ్రీనివాసరావు

హైదర్‌నగర్, జూలై 26(ఆంధ్రజ్యోతి): ఎడతెరిపి లేకుండా వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, బయటకు వచ్చేటప్పుడు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని హైదర్‌నగర్ డివిజన్ కార్పొరేటర్ నార్నె శ్రీనివాసరావు అన్నారు. శనివారం డివిజన్ పరిధిలోని నిజాంపేటరోడ్ హైటెన్షన్ లైన్, లేక్‌వ్యూ కాలనీ మెయిన్‌రోడ్డులో జీహెచ్ఎంసీ ఇంజనీరింగ్, డిజాస్టర్ రెస్పాన్స్, హైడ్రా బృందాలతో కలిసి పర్యటించారు. రోడ్లపై నిలిచిన నీటిని మోటార్ల సాయంతో బయటకు తోడి ప్రజలు, వాహనదారుల రాకపోకలకు ఇబ్బందులు లేకుండా చేశారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ. జీహెచ్ఎంసీ, హైడ్రా సంయుక్తంగా రోడ్లపై వరదనీరు నిల్వకుండా ఉండేందుకు అన్ని చర్యలు తీసుకుంటున్నదని, అందులో భాగంగా డివిజన్‌లోని లోతట్టు ప్రాంతాలను ముందుగానే గుర్తించడంపై దృష్టి పెట్టామన్నారు. ట్రాఫిక్‌కు అంతరాయం లేకుండా రోడ్లపై ఉన్న నీటిని మళ్లించడం జరుగుతోందని, వరద వల్ల దెబ్బతిన్న రోడ్లకు మరమ్మతులు చేయిస్తున్నామన్నారు. ఎక్కడ ఏ సమస్య తలెత్తినా ప్రజలు వెంటనే తన దృష్టికి తీసుకురావాలని సూచించారు. కార్యక్రమంలో జీహెచ్ఎంసీ ఇంజనీరింగ్ వర్క్ఇన్‌స్పెక్టర్ మహదేవ్, హైడ్రా టీం సూపర్‌వైజర్ గురు, డివిజన్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

లా పూర్తి చేసిన వారికి ఉచిత శిక్షణ

హైదరాబాద్ సిటీ, జూలై 26(ఆంధ్రజ్యోతి): 'లా' పూర్తి చేసిన అభ్యర్థులకు మూడేళ్ల ఉచిత శిక్షణ ఇవ్వడానికి హైదరాబాద్ జిల్లాలోని బీసీ అభ్యర్థుల నుంచి 2025-26 విద్యా సంవత్సరానికి దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు జిల్లా అదనపు కలెక్టర్ కదీవరన్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. అభ్యర్థులు యూజీసీచే గుర్తించిన విద్య సంస్థ నుంచి "లా" కోర్స్‌లో ఉత్తీర్ణులై ఉండాలని, అభ్యర్థులు లేదా వారి కుటుంబంలో ఎవరైనా గతంలో ఈ ఉచిత శిక్షణ పొంది ఉండరాదని పేర్కొన్నారు. బార్ కౌన్సిల్‌లో పేరు నమోదు చేసుకుని ఉండాలని తెలిపారు. బీసీ-ఏ (1), బీసీ-బీ (2), బీసీ-డీ (1) మొత్తం నలుగురు అభ్యర్థులను ఎంపిక చేస్తామని తెలిపారు. అర్హులైన అభ్యర్థులు తమ దరఖాస్తులను ఉపసంచాలకులు, వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ, హైదరాబాద్ జిల్లా 4వ అంతస్తు, స్ఫూర్తి భవనం, గ్లోబల్ హాస్పిటల్ పక్కన, లక్డీకాపూల్, హైదరాబాద్ అనే అడ్రస్‌కు ఆగస్టు 10వ తేదీ సాయంత్రం 5గంటల వరకు అందజేయాలని పేర్కొన్నారు. అభ్యర్థులు తమ వివరాలతో పాటు పాస్ పోర్ట్ సైజు ఫొటో, కులం, ఆదాయ ధ్రువీకరణ పత్రం, సర్టిఫికెట్ల జిరాక్స్ కాపీలను జత చేయాలని సూచించారు.

విద్యార్థులకు ఆర్థిక సాయం

చందానగర్, జూలై 26(ఆంధ్రజ్యోతి): పేద విద్యార్థులకు చేయూతనిస్తే వారు ఉన్నత శిఖరాలను అధిరోహిస్తారని లయన్స్ క్లబ్ వ్యవస్థాపక అధ్యక్షుడు కొండ విజయ్‌కుమార్ అన్నారు. చందానగర్ హుడా కాలనీకి చెందిన బీ-టెక్ విద్యార్థి మనీషాతో సహా నలుగురు విద్యార్థులకు రూ.75 వేల చెక్కును శనివారం హోప్ ఫౌండేషన్ కార్యాలయంలో అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. సమాజంలో ఎంతోమంది ధనికులు ఉన్నారని, వారంతా పేదవారి అభ్యున్నతికి తోడ్పడాలని కోరారు. కార్యక్రమంలో క్లబ్ సభ్యులు మల్లేష్, బసిరెడ్డి, కృష్ణారెడ్డి ప్రవీణ్‌రెడ్డి, రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు.



లబ్ధిదారులకు రేషన్ కార్డులు పంపిణీ చేస్తున్న మంత్రి శ్రీధర్ బాబు, ప్రభుత్వ చీఫ్‌విప్ మహేందర్‌రెడ్డి, ఎమ్మెల్యే రంగారెడ్డి

5 లక్షల మంది పేదలకు ఇళ్లు

- మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు

అబ్దుల్లాపూర్‌మెట్, జూలై 26(ఆంధ్రజ్యోతి): ప్రభుత్వం 5 లక్షల మంది పేదలకు ఇళ్లు కట్టించేందుకు సిద్ధంగా ఉందని ఐటీ శాఖ, రంగారెడ్డి జిల్లా ఇన్‌చార్జి మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు అన్నారు. నగర శివారు పెద్దఅంబర్‌పేట్‌లోని తారా కన్వెన్షన్‌లో ఏర్పాటు చేసిన కొత్త రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమానికి మంత్రి శ్రీధర్‌బాబుతో పాటు ప్రభుత్వ చీఫ్‌విప్ పట్నం మహేందర్‌రెడ్డి, ఎమ్మెల్యే మల్‌రెడ్డి రంగారెడ్డి, కలెక్టర్ నారాయణరెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా అబ్దుల్లాపూర్‌మెట్ మండలం, పెద్దఅంబర్‌పేట్ మున్సిపాలిటీ పరిధిలోని 10,050 మంది లబ్ధిదారులకు మంజూరీ అయిన కొత్త రేషన్ కార్డులను మంత్రి చేతుల మీదుగా పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో రోడ్డు డెవలప్‌మెంట్ కార్పొరేషన్ చైర్మన్ మల్‌రెడ్డి రాంరెడ్డి, గడ్డిఅన్నారం వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ చిలుక మధుసూధన్ రెడ్డి, తహసీల్దార్ సుదర్శన్‌రెడ్డితో పాటు అధికారులు పాల్గొన్నారు.



ఫలహార బండి ఊరేగింపులో పాల్గొన్న ఎమ్మెల్యే గాంధీ

ఘనంగా ఫలహారం బండి ఊరేగింపు

హైదర్‌నగర్, జూలై 26(ఆంధ్రజ్యోతి): బోనాల పండుగ సందర్భంగా జగద్గిరిగుట్టలో ఫలహారబండి ఊరేగింపు ఘనంగా నిర్వహించారు. ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ ముఖ్యఅతిథిగా హాజరై పూజలు చేసి ఫలహారబండి ఊరేగింపును ప్రారంభించారు. కార్యక్రమంలో నాయకులు ఎండీ ఇబ్రహీం, చంద్రమోహన్‌సాగర్, కాలనీ వాసులు పాల్గొన్నారు.



ఎమ్మెల్యే గాంధీకి సమస్యలు వివరిస్తున్న పాపారాయుడునగర్ వాసులు

పాపారాయుడునగర్‌లో సమస్యలు పరిష్కరించండి

హైదర్‌నగర్, జూలై 26(ఆంధ్రజ్యోతి): కూకట్‌పల్లి డివిజన్ పాపారాయుడునగర్‌లోని సమస్యలను పరిష్కరించాలని, పెండింగ్‌లో ఉన్న అభివృద్ధి పనులను చేపట్టాలని కాలనీవాసులు ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీకి విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు శనివారం వారు ఎమ్మెల్యేను వివేకానందనగర్‌లోని కార్యాలయంలో కలిసి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు కాలనీలోని రోడ్లు, డ్రైనేజీ వ్యవస్థను మెరుగుపరచాలని, యూజీడీ పైప్‌లైన్ వేయాలని, వీధి దీపాలు ఏర్పాటు చేయాలని ఎమ్మెల్యేను కోరారు. స్పందించిన ఎమ్మెల్యే త్వరలోనే కాలనీలో పర్యటించి సమస్యలను పరిశీలిస్తానని, అన్ని సమస్యలు పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు.

సమస్యలుంటే చెప్పండి.. పరిష్కరిస్తాం

- కాంగ్రెస్ నేత నాయినేని చంద్రకాంతరావు



హైదర్‌నగర్, జూలై 26(ఆంధ్రజ్యోతి): వివేకానందనగర్ డివిజన్‌లోని కాలనీల్లో ఏ సమస్య ఉన్నా తన దృష్టికి తీసుకురావాలని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు నాయినేని చంద్రకాంతరావు శనివారం ఓ ప్రకటనలో కోరారు. డివిజన్ పరిధిలోని సమస్యలతో పాటు పెండింగ్‌లో ఉన్న అభివృద్ధి పనులను తన దృష్టికి తీసుకొస్తే ఎమ్మెల్యే గాంధీ దృష్టికి తీసుకువెళ్లి వీలైనంత త్వరగా పరిష్కరిస్తామన్నారు. అనుప ఆసుపత్రి వద్ద సీసీరోడ్డు వేసేలా ఎమ్మెల్యే కృషి చేస్తారన్నారు. దీనిపై ప్రతిపక్షాలు అసత్య, కక్షపూరిత వాదనలు ప్రచారం చేస్తున్నారని, అవి ప్రజలు నమ్మేస్థితిలో లేరన్నారు.

ట్రాఫిక్ ఇక్కట్లు



నెక్సస్ మాల్ నుంచి జేఎన్టీయూ రోడ్డులో శనివారం సాయంత్రం భారీగా స్తంభించిన ట్రాఫిక్
- కూకట్‌పల్లి, (ఆంధ్రజ్యోతి)



బోరబండ స్టేషన్‌లో రైలు కోసం ఎదురుచూస్తున్న ప్రయాణికులు(ఫైల్)

బోరబండ ఎంఎంటీఎస్ రైల్వే సమాచారం

అల్లాపూర్, జూలై 26 (ఆంధ్రజ్యోతి): బోరబండ ఎంఎంటీఎస్ స్టేషన్ నుంచి లింగంపల్లి, హైదరాబాద్, ఫలక్‌నుమా (వయా సికింద్రాబాద్) వైపునకు వెళ్లే రైల్వే సమాచారాన్ని అధికారులు ఆదివారం వెల్లడించారు. ++ గుర్తు కలిగినవి సోమవారం నుంచి శుక్రవారం వరకు, && గుర్తు కల్గినవి కొత్తగా, అంటే ఏప్రిల్ 20 నుంచి పునరుద్ధరించినవి. %% గుర్తు కలిగిన రైలు ఘట్‌కేసర్ నుంచి ప్రారంభమై లింగంపల్లి వయా బోరబండ వెళ్తుంది. cc గుర్తు కలిగిన రైలు మేడ్చల్ నుంచి ప్రారంభమై లింగంపల్లి వయా బోరబండ వెళ్తుంది. రైలు రద్దు, సమయసూచికలో మార్పులకు స్టేషన్‌లో సంప్రదించాలని చెప్పారు.

లింగంపల్లి వైపు..

ఉదయం: 05:57,06:12, 06:30++, 07:09&&, 07:22, 08:17, 08:32, 08:49%% 09:02, 09:22cc, 09:42, 09:42, 10:17, 10:17, 10:27++, 11:12,
మధ్యాహ్నం: 12:01&&
సాయంత్రం: 16:57, 17:42++, 17:43, 17:57, 18:27, 18:51&&, 19:22, 19:15++,
రాత్రి: 20:11, 20:22, 20:42++, 21:02, 21:07, 21:41&&, 21:42++, 22:12, 22:37, 23:06&&, 23:17++, అర్ధరాత్రి: 00:17

ఫలక్‌నుమ వైపు..

ఉదయం: 04:16, 06:16, 07:01, 07:41++, 8:46, 09:15, 09:51, 10:41, 11:36&&
సాయంత్రం: 16:31++, 16:56&&, 17:29, 17:46&&, 17:56++, 18:16, 18:56++, 19:36, రాత్రి 20:11&&, 20:16++, 21:41, 21:51, 22:29, 22:36 (సికింద్రాబాద్ వరకు), 23:05++, 23:40

హైదరాబాద్‌కు

ఉదయం: 07:20, 08:15, 10:05
సాయంత్రం: 16:20++&&, 17:30, 19:10, రాత్రి 20:13, 29:25

మేడ్చల్‌కు..

ఉదయం: 10:26, సాయంత్రం: 18:46
ఘట్‌కేసర్‌కు: సాయంత్రం 17:36

బయటికెళ్లాలంటే గుబులే..!

ఎడతెరిపి లేని వర్షాలతో ఇబ్బందులు పడుతున్న ప్రజలు

- రోడ్లపై భారీగా నిలిచిపోతున్న వరద నీరు
- ఇంటి నుంచి కాలు బయట పెట్టాలంటేనే ఆలోచించాల్సిన పరిస్థితి
- ఉద్యోగులు, విద్యార్థులకు తప్పని తిప్పలు



మియాపూర్‌లో రోడ్డుపై నిలిచిన వర్షం నీరు



గచ్చిబౌలిలో స్తంభించిన ట్రాఫిక్



కొండాపూర్‌లో..



మియాపూర్‌లో గుంతలతో అధ్వానంగా మారిన రోడ్డు

చందానగర్, జూలై 26(ఆంధ్రజ్యోతి): ఎడతెరిపి లేని వర్షాలకు శేరిలింగంపల్లి నియోజకవర్గం తడిసి ముద్దయింది. గత నాలుగు రోజుల నుంచి కురుస్తున్న వర్షాలతో జనజీవనం అస్తవ్యస్తంగా మారింది. ఇంటి నుంచి బయటకు వెళ్లాలంటేనే ఆలోచించాల్సిన పరిస్థితి నెలకొంది. ఉదయం సాయంత్రం సమయాల్లో ఎక్కువగా వర్షం కురుస్తుండడంతో ఉద్యోగులు, విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఏకధాటి వర్షంతో చాలా ప్రాంతాల్లో రోడ్లు చెరువులను తలపిస్తున్నాయి. కొన్ని రహదారుల్లో అడుగు నుంచి అడుగున్నర మేర నీరు నిలవ ఉండడంతో విద్యార్థులు అవస్థలు పడుతున్నారు. కొన్ని రోడ్లు గుంతలతో అధ్వానంగా మారడంతో ద్విచక్రవాహనదారులు అదుపు తప్పి పడిపోతున్నారు. చందానగర్, మియాపూర్, కొండాపూర్, మాదాపూర్, గచ్చిబౌలి, రాయదుర్గం, శేరిలింగంపల్లి, గౌలిదొడ్డి, నానక్‌రాంగూడ, పత్రికానగర్, ముస్లిం బస్తీ, టెలికాంనగర్ తదితర ప్రాంతాల్లోని రోడ్లు వర్షం నీటితో నిండిపోయాయి. జీహెచ్ఎంసీ విపత్తు నివారణ బృందాలు రోడ్లపై నిలిచిన నీటిని తొలగిస్తున్నప్పటికీ పూర్తి స్థాయిలో రోడ్లు సాధారణ స్థితికి రావడం లేదు. పరిస్థితి ఇలానే కొనసాగితే పరిసరాలు అపరిశుభ్రంగా మారి ప్రజలు అనారోగ్యాల బారిన పడే అవకాశం ఉంటుందని పలువురు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

చిరు వ్యాపారుల అవస్థలు

రాయదుర్గం, జూలై 26(ఆంధ్రజ్యోతి): రోజుల తరబడి వర్షం కురుస్తుండటంతో ఫుట్‌పాత్‌లు, రోడ్ల పక్కన ఉండే చిరు వ్యాపారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ముసురు వర్షంతో వ్యాపారం సాగడం లేదని, రోజు గడవడం కష్టంగా మారిందని వారు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. రాయదుర్గం, గచ్చిబౌలి ప్రాంతాల్లో రెయిన్ కోట్లు, గొడుగులు అమ్మకాలు మాత్రం జోరందుకున్నాయి.

బయటికెళ్లాలంటే గుబులే..!

ఎడతెరిపి లేని వర్షాలతో ఇబ్బందులు పడుతున్న ప్రజలు

- రోడ్లపై భారీగా నిలిచిపోతున్న వరద నీరు
- ఇంటి నుంచి కాలు బయట పెట్టాలంటేనే ఆలోచించాల్సిన పరిస్థితి
- ఉద్యోగులు, విద్యార్థులకు తప్పని తిప్పలు

చందానగర్, జూలై 26(ఆంధ్రజ్యోతి): ఎడతెరిపి లేని వర్షాలకు శేరిలింగంపల్లి నియోజకవర్గం తడిసి ముద్దయింది. గత నాలుగు రోజుల నుంచి కురుస్తున్న వర్షాలతో జనజీవనం అస్తవ్యస్తంగా మారింది. ఇంటి నుంచి బయటకు వెళ్లాలంటేనే ఆలోచించాల్సిన పరిస్థితి నెలకొంది. ఉదయం సాయంత్రం సమయాల్లో ఎక్కువగా వర్షం కురుస్తుండడంతో ఉద్యోగులు, విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఏకధాటి వర్షంతో చాలా ప్రాంతాల్లో రోడ్లు చెరువులను తలపిస్తున్నాయి. కొన్ని రహదారుల్లో అడుగు నుంచి అడుగున్నర మేర నీరు నిలవ ఉండడంతో విద్యార్థులు అవస్థలు పడుతున్నారు. కొన్ని రోడ్లు గుంతలతో అధ్వానంగా మారడంతో ద్విచక్రవాహనదారులు అదుపు తప్పి పడిపోతున్నారు. చందానగర్, మియాపూర్, కొండాపూర్, మాదాపూర్, గచ్చిబౌలి, రాయదుర్గం, శేరిలింగంపల్లి, గౌలిదొడ్డి, నానక్‌రాంగూడ, పత్రికానగర్, ముస్లిం బస్తీ, టెలికాంనగర్ తదితర ప్రాంతాల్లోని రోడ్లు వర్షం నీటితో నిండిపోయాయి. జీహెచ్‌ఎంసీ విపత్తు నివారణ బృందాలు రోడ్లపై నిలిచిన నీటిని తొలగిస్తున్నప్పటికీ పూర్తి స్థాయిలో రోడ్లు సాధారణ స్థితికి రావడం లేదు. పరిస్థితి ఇలానే కొనసాగితే పరిసరాలు అపరిశుభ్రంగా మారి ప్రజలు అనారోగ్యాల బారిన పడే అవకాశం ఉంటుందని పలువురు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.


మియాపూర్‌లో రోడ్డుపై నిలిచిన వర్షం నీరు


గచ్చిబౌలిలో స్తంభించిన ట్రాఫిక్


కొండాపూర్‌లో..


మియాపూర్‌లో గుంతలతో అధ్వానంగా మారిన రోడ్డు

చిరు వ్యాపారుల అవస్థలు

రాయదుర్గం, జూలై 26(ఆంధ్రజ్యోతి): రోజుల తరబడి వర్షం కురుస్తుండటంతో ఫుట్‌పాత్‌లు, రోడ్ల పక్కన ఉండే చిరు వ్యాపారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ముసురు వర్షంతో వ్యాపారం సాగడం లేదని, రోజు గడవడం కష్టంగా మారిందని వారు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. రాయదుర్గం, గచ్చిబౌలి ప్రాంతాల్లో రెయిన్ కోట్లు, గొడుగులు అమ్మకాలు మాత్రం జోరందుకున్నాయి.

సమస్యలుంటే చెప్పండి.. పరిష్కరిస్తాం

- కాంగ్రెస్ నేత నాయినేని చంద్రకాంతరావు


చంద్రకాంతరావు

హైదర్‌నగర్, జూలై 26(ఆంధ్రజ్యోతి): వివేకానందనగర్ డివిజన్‌లోని కాలనీల్లో ఏ సమస్య ఉన్నా తన దృష్టికి తీసుకురావాలని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు నాయినేని చంద్రకాంతరావు శనివారం ఓ ప్రకటనలో కోరారు. డివిజన్ పరిధిలోని సమస్యలతో పాటు పెండింగ్‌లో ఉన్న అభివృద్ధి పనులను తన దృష్టికి తీసుకొస్తే ఎమ్మెల్యే గాంధీ దృష్టికి తీసుకువెళ్లి వీలైనంత త్వరగా పరిష్కరిస్తామన్నారు. అనువ ఆసుపత్రి వద్ద సీసీరోడ్డు వేసేలా ఎమ్మెల్యే కృషి చేస్తారన్నారు. దీనిపై ప్రతిపక్షాలు అసత్య, కక్షపూరిత వాదనలు ప్రచారం చేస్తున్నారని, అవి ప్రజలు నమ్మేస్థితిలో లేరన్నారు.


కార్పొరేటర్ శ్రీకాంత్‌కు వినతిపత్రం అందజేస్తున్న కాలనీవాసులు

మయూరీనగర్‌లో సమస్యలు పరిష్కరించాలి

మియాపూర్, జూలై 26(ఆంధ్రజ్యోతి): మియాపూర్ డివిజన్ మయూరీనగర్‌లో సమస్యలను పరిష్కరించాలంటూ శనివారం కాలనీవాసులు కార్పొరేటర్ ఉప్పలపాటి శ్రీకాంత్‌కు వినతిపత్రం అందజేశారు. కాలనీలో అసంతృప్తిగా ఉన్న యూజీడీ, తాగునీటి పైప్‌లైన్లు, సీసీ రోడ్లను త్వరితగతిన పూర్తిచేయాలని, కొత్తగా చేపట్టాల్సిన పనులను ప్రారంభించాలని కోరారు. ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ సహకారంతో అన్ని పనులను దశలవారీగా పూర్తిచేస్తానని కార్పొరేటర్ హామీ ఇచ్చారు. కార్యక్రమంలో కిషోర్, రామారాజు, హరికృష్ణ, రామిరెడ్డి, నాగరాజు, రమణారెడ్డి, కృష్ణకుమార్, ఈశ్వరయ్య, వెంకట్, వేణు పాల్గొన్నారు.

ఘనంగా ఫలహారం బండి ఊరేగింపు

హైదర్‌నగర్, జూలై 26 (ఆంధ్రజ్యోతి): బోనాల పండుగ సందర్భంగా జగద్గిరిగుట్టలో ఫలహార బండి ఊరేగింపు ఘనంగా నిర్వహించారు. ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ ముఖ్యఅతిథిగా హాజరై పూజలు చేసి ఫలహారబండి ఊరేగింపును ప్రారంభించారు. కార్యక్రమంలో నాయకులు ఎండీ ఇబ్రహీం, చంద్రమోహన్‌సాగర్, కాలనీ వాసులు పాల్గొన్నారు.


ఫలహార బండి ఊరేగింపులో పాల్గొన్న ఎమ్మెల్యే గాంధీ


ఎమ్మెల్యే గాంధీతో పాపారాయుడునగర్ వాసులు

సమస్యలు పరిష్కరించండి..

కూకట్‌పల్లి డివిజన్ పాపారాయుడునగర్‌లోని సమస్యలను పరిష్కరించాలని, పెండింగ్‌లో ఉన్న అభివృద్ధి పనులను చేపట్టాలని కాలనీవాసులు ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీకి విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు శనివారం వారు ఎమ్మెల్యేను వివేకానందనగర్‌లోని కార్యాలయంలో కలిసి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు కాలనీలోని రోడ్లు, డ్రైనేజీ వ్యవస్థను మెరుగుపరచాలని, యూజీడీ పైప్‌లైన్ వేయాలని, వీధి దీపాలు ఏర్పాటు చేయాలని ఎమ్మెల్యేను కోరారు. స్పందించిన ఎమ్మెల్యే త్వరలోనే కాలనీలో పర్యటించి సమస్యలను పరిశీలిస్తానని, అన్ని సమస్యలు పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు.

శ్మశానవాటికను అభివృద్ధి చేయాలి..

గచ్చిబౌలి, జూలై 26(ఆంధ్రజ్యోతి): నల్లగండ్ల గ్రామంలోని హరిజన శ్మశానవాటికను అభివృద్ధి చేయాలని గ్రామస్తులు ఎమ్మెల్యే గాంధీకి విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు శనివారం నల్లగండ్ల గ్రామస్తులు గాంధీని కలిసి వినతిపత్రం అందజేశారు. శ్మశానవాటికలో అసంపూర్తి పనులు మిగిలి ఉన్నాయని, విద్యుత్ సౌకర్యం కల్పించాలని, ప్రహరీ నిర్మించాలని, నీటి సౌకర్యం, స్నానపు గదులు, విద్యుత్‌తో దహనం చేసే ప్లాంట్‌ను ఏర్పాటు చేయాలని కోరారు. స్పందించిన ఎమ్మెల్యే మాట్లాడుతూ.. నల్లగండ్ల గ్రామంలో ప్రజలకు అన్ని సదుపాయాలు కల్పిస్తున్నామని, అసంపూర్తిగా ఉన్న పనులను త్వరలోనే పూర్తి చేస్తామని హామీ ఇచ్చారు.


మాట్లాడుతున్న డాక్టర్ సత్య ప్రకాశ్ సరస్వతి

'ప్రతీ అడుగులో శాంతి ఉంటే కార్యాలు సఫలం'

రాయదుర్గం, జూలై 26(ఆంధ్రజ్యోతి): జీవిత అంతిమ స్వరూపం శాంతి, అంతిమ మంత్రం ఓశాంతి అని మన వేదాలు చెప్పాయని, శాంతి ప్రతి అడుగులో ఉంటే మీ కార్యం సఫలమవుతుందని ధర్మాచార్య ప్రముఖ్ విశ్వ కుటుంబ్ ధర్మ పరిషత్ స్వామి డాక్టర్ సత్య ప్రకాశ్ సరస్వతి రుద్ర దండి మహరాజ్ అన్నారు. గచ్చిబౌలిలోని బ్రహ్మకుమారీస్ శాంతి సరోవర్‌లో శనివారం సనాతన చర్చ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. బ్రహ్మకుమారీస్ సంస్థ ఉద్దేశం కేవలం శాంతి స్థాపన మాత్రమే కాదని, సనాతన ధర్మ స్థాపన చేయడం, భారతదేశ వైభవాన్ని ఉన్నతంగా తీర్చిదిద్దడమన్నారు. అందుకు శాంతి తప్పని సరి అన్నారు. ప్రస్తుతం అన్ని చోట్లా యుద్ధాలు జరుగుతున్నాయని, ధర్మ పరిపాలన, శాంతి స్థాపనే వీటికి పరిష్కారమని ఆయన వివరించారు. బ్రహ్మకుమారీస్ స్థానిక కేంద్రాల డైరెక్టర్ బీకే కులదీప్ దీదీ మాట్లాడుతూ.. బ్రహ్మకుమారీస్ త్యాగానికి, స్వచ్ఛతకు ప్రతీక అన్నారు. కార్యక్రమంలో బీకే అంజలి, బీకే వంశీ, రాజేష్‌కుమార్, డాక్టర్ జనార్దన్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



విద్యార్థులకు చెక్కు అందజేస్తున్న విజయ్‌కుమార్

విద్యార్థులకు ఆర్థిక సాయం

చందానగర్, జూలై 26(ఆంధ్రజ్యోతి): పేద విద్యార్థులకు చేయూతనిస్తే వారు ఉన్నత శిఖరాలను అధిరోహిస్తారని లయన్స్ క్లబ్ వ్యవస్థాపక అధ్యక్షుడు కొండ విజయ్‌కుమార్ అన్నారు. చందానగర్ హుడా కాలనీకి చెందిన బీటెక్ విద్యార్థి మనీషాతో సహా నలుగురు విద్యార్థులకు రూ.75 వేల చెక్కును శనివారం హోప్ ఫౌండేషన్ కార్యాలయంలో అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. సమాజంలో ఎంతోమంది ధనికులు ఉన్నారని, వారంతా పేదవారి అభ్యున్నతికి తోడ్పడాలని కోరారు. కార్యక్రమంలో క్లబ్ సభ్యులు మల్లేష్, బసిరెడ్డి, కృష్ణారెడ్డి ప్రవీణ్‌రెడ్డి, రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

లా పూర్తి చేసిన వారికి ఉచిత శిక్షణ

- ఆగస్టు 10 వరకు దరఖాస్తుల స్వీకరణ

హైదరాబాద్ సిటీ, జూలై 26(ఆంధ్రజ్యోతి): 'లా' పూర్తి చేసిన అభ్యర్థులకు మూడేళ్ల ఉచిత శిక్షణ ఇవ్వడానికి హైదరాబాద్ జిల్లాలోని బీసీ అభ్యర్థుల నుంచి 2025-26 విద్యా సంవత్సరానికి దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు జిల్లా అదనపు కలెక్టర్ కదీవరన్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. అభ్యర్థులు యూజీసీచే గుర్తించిన విద్య సంస్థ నుంచి "లా" కోర్స్‌లో ఉత్తీర్ణులై ఉండాలని, అభ్యర్థులు లేదా వారి కుటుంబంలో ఎవరైనా గతంలో ఈ ఉచిత శిక్షణ పొంది ఉండరాదని పేర్కొన్నారు. బార్ కౌన్సిల్‌లో పేరు నమోదు చేసుకుని ఉండాలని తెలిపారు. బీసీ-ఏ (1), బీసీ-బీ (2), బీసీ-డీ (1) మొత్తం నలుగురు అభ్యర్థులను ఎంపిక చేస్తామని తెలిపారు. అర్హులైన అభ్యర్థులు తమ దరఖాస్తులను ఉపసంచాలకులు, వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ, హైదరాబాద్ జిల్లా 4వ అంతస్తు, స్ఫూర్తి భవనం, గ్లోబల్ హాస్పిటల్ పక్కన, లక్డీకాపూల్, హైదరాబాద్ అనే అడ్రస్‌కు ఆగస్టు 10వ తేదీ సాయంత్రం 5గంటల వరకు అందజేయాలని పేర్కొన్నారు. అభ్యర్థులు తమ వివరాలతో పాటు పాస్ పోర్ట్ సైజు ఫొటో, కులం, ఆదాయ ధ్రువీకరణ పత్రంతో పాటు సర్టిఫికెట్స్ జిరాక్స్ కాపీలను జత చేయాలని సూచించారు.

పోకిరీల భరతం పడుతున్న షీటీమ్స్

- డెకాయ్ ఆపరేషన్లు నిర్వహించి పలువురి అరెస్ట్
- తల్లిదండ్రుల సమక్షంలో కౌన్సెలింగ్

హైదరాబాద్ సిటీ, జూలై 26(ఆంధ్రజ్యోతి): బాలికలు మహిళలను వేధించే పోకిరీలను ఎట్టి పరిస్థితుల్లో విడిచే ప్రసక్తి లేదని, వేధింపుల బారినపడ్డ వారు నిర్భయంగా ఫిర్యాదు చేయాలని రాచకొండ సీపీ సుధీర్‌బాబు అన్నారు. రాచకొండ సీటీమ్స్, ఉమెన్ సేఫ్టీ వింగ్ ఆధ్వర్యంలో మహిళలను వేధిస్తున్న 198మందిని పట్టుకున్నారు. వారిలో పోకిరీలకు కుటుంబ సభ్యుల సమక్షంలో కౌన్సెలింగ్ నిర్వహించారు. అశ్లీల ఫొటోలు పంపుతూ యజమానిని వేధిస్తున్న వంటమాస్టర్, మెట్రోస్టేషన్‌లో పనిచేస్తున్న మహిళను వేధిస్తున్న సహోద్యోగి, ప్రేమించమంటూ సోషల్ మీడియాలో వేధింపులకు గురిచేస్తున్న యువకుడిపై పోలీసులు క్రిమినల్ కేసులు నమోదు చేశారు. అంతేకాకుండా బస్టాండ్‌లు, షాపింగ్ మాల్స్, హోటల్స్, మార్కెట్ వంటి రద్దీ ప్రాంతాల్లో డెకాయ్ ఆపరేషన్లు నిర్వహించిన షీటీమ్స్, వీరి చేష్టలను వీడియో తీసి పోకిరీలను అదుపులోకి తీసుకున్నారు. కమిషనరేట్ పరిధిలో ఈనెల 1 నుంచి 15 తేదీ వరకు షీటీమ్స్ ఆధ్వర్యంలో 73 అవగాహన కార్యక్రమలు నిర్వహించి 14,175 మందికి మహిళా హక్కులు, నేరాల పట్ల అప్రమత్తత వంటి అంశాలపై శిక్షణ అందించారు.

సైబరాబాద్ పరిధిలో..

సైబరాబాద్ షీటీమ్స్ డెకాయ్ ఆపరేషన్లలో భాగంగా బహిరంగ ప్రాంతాల్లో మహిళలను వేధిస్తున్న 36మంది పోకిరీలను అదుపులోకి తీసుకున్నారు. పోకిరీల చేష్టలను రికార్డ్ చేసిన షీటీమ్స్ వారిపై పెట్టీ కేసులు నమోదు చేశారు. అంతేకాకుండా షీటీమ్స్ ఆధ్వర్యంలో పలు ప్రాంతాల్లో 64 అవగాహన కార్యక్రమాలను నిర్వహించారు. సైబరాబాద్ కమిషనరేట్ పరిధిలో ఆపరేషన్ ముస్కాన్ 11లో భాగంగా 404 మంది చిన్నారులను కాపాడారు. వారిలో 14మంది చిన్నారులను షెల్టర్ హోమ్‌కు తరలించారు. బాలలను పనుల్లో పెట్టుకున్న 96 మందిపై కేసులు నమోదు చేశారు.


కౌశిక్‌రెడ్డి దిష్టిబొమ్మను దహనం చేస్తున్న ఎన్ఎస్‌యూఐ నాయకులు


కౌశిక్‌రెడ్డి ఇంటి వద్ద బీఆర్ఎస్ నాయకులు

సీఎం రేవంత్‌రెడ్డికి కౌశిక్‌రెడ్డి క్షమాపణలు చెప్పాలి

- ఎన్ఎస్‌యూఐ నాయకుల డిమాండ్
- కౌశిక్‌రెడ్డి దిష్టిబొమ్మ దహనం చేసి నిరసన

గచ్చిబౌలి, జూలై 26(ఆంధ్రజ్యోతి): ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి సీఎం రేవంత్‌రెడ్డిపై చేసిన వ్యాఖ్యలను ఖండిస్తూ ఎన్ఎస్‌యూఐ ఆధ్వర్యంలో శనివారం కొండాపూర్‌లో కౌశిక్‌రెడ్డి దిష్టిబొమ్మను దహనం చేశారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ.. సీఎం రేవంత్‌కు వెంటనే క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేశారు. భవిష్యత్తులో ఇలాంటి వ్యాఖ్యలు చేస్తే సహించేది లేదని హెచ్చరించారు.

కౌశిక్‌రెడ్డి ఇంటి వద్ద భారీ బందోబస్తు..

కౌశిక్‌రెడ్డి ఇంటిపై దాడిచేస్తామని ఎన్ఎస్‌యూఐ నాయకులు హెచ్చరించడంతో ఉదయం 7 గంటలకే గచ్చిబౌలి పోలీసులు కౌశిక్‌రెడ్డి ఇంటి వద్ద భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు. నియోజకవర్గంలోని కార్పొరేటర్లు, మాజీ కార్పొరేటర్లు, బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు కౌశిక్‌రెడ్డి ఇంటికి చేరుకుని ఆయనకు మద్దతు తెలిపారు. సాయంత్రం వరకు అక్కడే ఉన్న బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు ఎన్ఎస్‌యూ నాయకులు రాకపోవడంతో అక్కడి నుంచి వెళ్లిపోయారు. మాజీ సీఎం కేసీఆర్, బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, మాజీ మంత్రి హరీశ్‌రావుపై ఇష్టం వచ్చినట్లు మాట్లాడితే సహించేది లేదని, అధికారంలో ఉంటే తాము భయపడాలా అని బీఆర్ఎస్ నాయకులు అన్నారు.


ఎర్రగడ్డ బీఆర్ఎస్ నేతలతో సమావేశమైన ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు

జూబ్లీహిల్స్ ఉపఎన్నికల్లో సత్తా చాటాలి

- ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు

కూకట్‌పల్లి, జూలై 26 (ఆంధ్రజ్యోతి): వచ్చే జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో బీఆర్ఎస్ సత్తాచాటాలని కూకట్‌పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు ఆ పార్టీ నాయకులకు పిలుపునిచ్చారు. ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో శనివారం ఆయన ఎర్రగడ్డ బీఆర్ఎస్ నాయకులతో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా కృష్ణారావు మాట్లాడుతూ... ఎమ్మెల్యే మాగంటి గోపీనాథ్ ఇటీవల మృతి చెందిన నేపథ్యంలో జూబ్లీహిల్స్ నియోజకవర్గంలో కొద్ది రోజుల్లో ఉపఎన్నికలు జరిగే అవకాశం ఉందని, మరోసారి గులాబీ జెండా ఎగురవేసేందుకు బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు ఇంటింటికీ వెళ్లి జోరుగా ప్రచారం చేయాలని కోరారు బీఆర్ఎస్ హయాంలో నగరంలో జరిగిన అభివృద్ధిని ప్రజలకు వివరించి ఓట్లు అభ్యర్థించాలని సూచించారు. కాంగ్రెస్ హయంలో ఇప్పటివరకు ఎక్కడా అభివృద్ధి పనులు చేపట్టడం లేదని ఎమ్మెల్యే కృష్ణారావు విమర్శలు గుప్పించారు. కార్యక్రమంలో ఎర్రగడ్డ బీఆర్ఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

ద్విచక్రవాహన దొంగల ముఠా అరెస్ట్

శేరిలింగంపల్లి, జూలై 26(ఆంధ్రజ్యోతి): ద్విచక్రవాహనాలను చోరీ చేస్తున్న ఐదుగురు సభ్యుల ముఠాను మియాపూర్ పోలీసులు అరెస్టు చేసి 17 ద్విచక్రవాహనాలను స్వాధీనం చేసుకున్నారు మియాపూర్ పోలీస్ స్టేషన్ ఏసీపీ శ్రీనివాస్ కుమార్, ఇన్‌స్పెక్టర్ శివప్రసాద్, డీఐ రమేష్ నాయుడు కేసు వివరాలు వెల్లడించారు. బాన్సువాడకు చెందిన షేక్ సోహైల్ (20) డ్రైవర్‌గా పనిచేస్తున్నాడు. అదే ప్రాంతానికి చెందిన షేక్ అహ్మద్(24), సల్మాన్ ఖాన్(20) పాటు సోహైల్ అలీ, కేస్మాత్ అలీ అనే మైనర్లు కలిసి రాత్రి వేళల్లో ఇళ్ల ముందు, రోడ్ల పక్కన పార్క్ చేసిన బైక్‌లను చోరీ చేసి బాన్సువాడ చుట్టుపక్కల ప్రాంతాలలో విక్రయిస్తున్నారు. ప్రధాన నిందితుడు షేక్ షోహేల్‌పై కామారెడ్డిలో ఆరు కేసులు నమోదు కాగా జైలుకు వెళ్లి వచ్చాడు. ఆ తర్వాత కూడా కొందరితో ముఠాగా ఏర్పడి సైబరాబాద్, రాచకొండ, హైదరాబాద్ కమిషనరేట్‌ల పరిధిలో బైక్ చోరీలకు పాల్పడుతున్నాడు. వీరిపై మూడు కమిషనరేట్‌ల పరిధిలో మొత్తం 10 కేసులు నమోదయ్యాయి. ఈ క్రమంలో మియాపూర్ మయూరినగర్‌కు చెందిన ఉమాశంకర్ ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. నిందితులను అరెస్టు చేసి విచారించగా చోరీలకు పాల్పడినట్లు అంగీకరించారు.


రోడ్డుపై నీటి తొలగింపును పరిశీలిస్తున్న కార్పొరేటర్

ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

హైదర్‌నగర్, జూలై 26(ఆంధ్రజ్యోతి): ఎడతెరిపి లేకుండా వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, బయటకు వచ్చేటప్పుడు జాగ్రత్తలు తీసుకోవాలని హైదర్‌నగర్ కార్పొరేటర్ నార్నె శ్రీనివాసరావు సూచించారు. శనివారం డివిజన్ పరిధిలోని నిజాంపేట్ రోడ్డు హైటెన్షన్‌లైన్, లేక్‌వ్యూ కాలనీ మెయిన్ రోడ్డులో జీహెచ్‌ఎంసీ ఇంజనీరింగ్, డిజాస్టర్ రెస్పాన్స్, హైడ్రా సిబ్బందితో కలిసి పర్యటించారు. రోడ్లపై నిలిచిన నీటిని మోటర్లతో తొలగించి రాకపోకలకు ఇబ్బందులు లేకుండా చేశారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ.. జీహెచ్‌ఎంసీ, హైడ్రా సంయుక్తంగా రోడ్లపై వరద నీరు నిలవకుండా చర్యలు తీసుకుంటున్నారని, అందులో భాగంగా డివిజన్‌లోని లోతట్టు ప్రాంతాలపై ప్రత్యేక దృష్టి పెట్టినట్లు తెలిపారు. దెబ్బతిన్న రోడ్లకు మరమ్మతులు చేస్తున్నామని, ఎక్కడ సమస్యలు తన దృష్టికి తీసుకురావాలని ప్రజలకు సూచించారు.



లబ్ధిదారులకు రేషన్ కార్డులు పంపిణీ చేస్తున్న మంత్రి శ్రీధర్ బాబు, ప్రభుత్వ చీఫ్‌విప్ మహేందర్‌రెడ్డి, ఎమ్మెల్యే రంగారెడి

5 లక్షల మంది పేదలకు ఇళ్లు

- మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు

అబ్దుల్లాపూర్‌మెట్, జూలై 26(ఆంధ్రజ్యోతి): ప్రభుత్వం 5 లక్షల మంది పేదలకు ఇళ్లు కట్టించేందుకు సిద్ధంగా ఉందని ఐటీ శాఖ, రంగారెడ్డి జిల్లా ఇన్‌చార్జి మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు అన్నారు. నగర శివారు పెద్దఅంబర్‌పేట్‌లోని తారా కన్వెన్షన్‌లో ఏర్పాటు చేసిన కొత్త రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమానికి మంత్రి శ్రీధర్‌బాబుతో పాటు ప్రభుత్వ చీఫ్‌విప్ పట్నం మహేందర్‌రెడ్డి, ఎమ్మెల్యే మల్‌రెడ్డి రంగారెడ్డి, కలెక్టర్ నారాయణరెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా అబ్దుల్లాపూర్‌మెట్ మండలం, పెద్దఅంబర్‌పేట్ మున్సిపాలిటీ పరిధిలోని 10,050 మంది లబ్ధిదారులకు మంజూరీ అయిన కొత్త రేషన్ కార్డులను మంత్రి చేతుల మీదుగా పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో రోడ్డు డెవలప్‌మెంట్ కార్పొరేషన్ చైర్మన్ మల్‌రెడ్డి రాంరెడ్డి, గడ్డిఅన్నారం వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ చిలుక మధుసూదన్‌రెడ్డి, తహసీల్దార్ సుదర్శన్‌రెడ్డితో పాటు అధికారులు పాల్గొన్నారు.

లీలాప్రసాద్‌కు ఉత్తమ సేవా అవార్డు

మియాపూర్, జూలై 26(ఆంధ్రజ్యోతి): మియాపూర్ మాతృశ్రీనగర్‌కు చెందిన లీలాప్రసాద్ ఉత్తమ సేవా అవార్డుకు ఎంపికయ్యారు. జీహెచ్‌ఎంసీ పరిధిలో 14 సంవత్సరాలుగా పలు సేవా కార్యక్రమాలు చేసినందుకు గాను ఆయనకు విశ్వగురు వరల్డ్ రికార్డ్ సంస్థ వారు ఈ అవార్డు అందజేశారు. బాచుపల్లిలో జరిగిన ఓ కార్యక్రమంలో ఆయన అవార్డు అందుకున్నారు.


అవార్డు అందుకుంటున్న లీలాప్రసాద్

సిటిజన్ ఆస్పత్రిని తనిఖీ చేసిన అధికారులు

గచ్చిబౌలి, జూలై 23(ఆంధ్రజ్యోతి): రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ అడిషనల్ డైరెక్టర్, అధికారులు నల్లగండ్ల సిటిజన్ ఆస్పత్రిని తనిఖీ చేశారు. ఆస్పత్రి అనుమతి పత్రాలు, వైద్యులు, సిబ్బంది వివరాలు, ఫైర్ సెఫ్టీ, వేస్టును ఏ విధంగా తరలిస్తున్నారు తదితర వివరాలు ఆస్పత్రి నిర్వాహకులను అడిగి తెలుసుకున్నారు. ఆస్పత్రి ఆవరణలో గ్రీనరీ పెంచాలని, ఆస్పత్రి పరిసరాల్లో పొగ తాగరాదని బోర్డులు తెలుగు, ఇంగ్లిష్‌లో ఏర్పాటు చేయాలని ఆదేశించారు. ఈ తనిఖీల్లో వైద్య ఆరోగ్యశాఖ అధికారులు, టాస్క్‌ఫోర్స్ అధికారులు సునీల్‌రాజు, వెంకటరామిరెడ్డి, నిరంజన్‌రావు, వాణి తదితరులు పాల్గొన్నారు.

ఓపెన్ ఇంటర్ అడ్మిషన్ల గడువు 31 వరకు

పేట్‌బషీరాబాద్, జూలై 26 (ఆంధ్రజ్యోతి) :ఓపెన్ ఇంటర్ అడ్మిషన్ గడువు ఈనెల 31తో ముగుస్తుందని, అపరాధ రుసుంతో ఆగస్టు 28 వరకు ప్రభుత్వం అవకాశం ఇచ్చిందని కుత్బుల్లాపూర్ ప్రభుత్వ జూనియర్ కళాశాల అసిస్టెంట్ కో-ఆర్డినేటర్ ఉపేందర్ తెలిపారు. తమ కళాశాలలో అడ్మిషన్లు జరుగుతున్నాయని, ఎంపీసీ, బైపీసీ,సీఈసీ, హెచ్‌ఈసీ, ఎంబీఐపీసీ, ఎంఈసీ గ్రూప్‌ల్లో సీట్లు అందుబాటులో ఉన్నాయన్నారు. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన సూచించారు.



జెండా ఊపి 5కె రన్‌ను ప్రారంభిస్తున్న రామచందర్‌రావు

కార్గిల్ వీరజవాన్ల త్యాగాలు చిరస్మరణీయం

●బీజేపీ అధ్యక్షుడు ఎన్.రామచందర్‌రావు

షాపూర్‌నగర్, జూలై 26(ఆంధ్రజ్యోతి): కార్గిల్ దివస్ నేపథ్యంలో దేశ రక్షణకోసం కార్గిల్ యుద్ధంలో వీరోచితంగా పోరాడి వీరమరణం పొందిన జవాన్లకు శ్రద్ధాంజలి ఘటిస్తూ శనివారం షాపూర్‌నగర్ చౌరస్తాలోని బీజేపీ కార్యాలయం నుంచి సూరారం కట్టమైసమ్మ ఆలయం వరకు 5కే రన్ నిర్వహించారు. బీజేపీ షాపూర్‌నగర్ డివిజన్ అధ్యక్షుడు కేశవ్‌యాదవ్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ రన్‌ను రాష్ట్ర బీజేపీ అధ్యక్షుడు ఎన్. రామచందర్‌రావు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశం కోసం ప్రాణాలు అర్పించిన జవాన్ల స్మరించుకోవాల్సిన అవసరం ఉందన్నారు. వారి త్యాగాలను దేశ ప్రజలు ఎన్నటికీ మరువరాదని, వీరజవాన్ల స్మరించుకొంటూ బీజేపీ ఆధ్వర్యంలో కార్యక్రమాలు నిర్వహించడం హర్షనీయమన్నారు. కార్యక్రమంలో పార్టీ మేడ్చల్ జిల్లా అధ్యక్షుడు డాక్టర్ ఎస్. మల్లారెడ్డి, రాష్ట్ర ఓబీసీ మోర్చా ప్రధాన కార్యదర్శి ఎన్. దివాకర్, 125వ డివిజన్ కార్పొరేటర్ రావుల శేషగిరి, నాయకులు రాజిరెడ్డి, బి. రవి, గిరివర్ధన్‌రెడ్డి, జేకే. శేఖర్‌యాదవ్, భరత్‌సింహారెడ్డి, విజేందర్‌రెడ్డి, రాజేష్‌చారి, రాజు, సతీష్ సాగర్, తదితరులు పాల్గొన్నారు.

లా పూర్తి చేసిన వారికి ఉచిత శిక్షణ

● ఆగస్టు 10 వరకు దరఖాస్తుల స్వీకరణ

హైదరాబాద్ సిటీ, జూలై 26 (ఆంధ్రజ్యోతి):'లా' పూర్తి చేసిన అభ్యర్థులకు మూడేళ్ల ఉచిత శిక్షణ ఇవ్వడానికి హైదరాబాద్ జిల్లాలోని బీసీ అభ్యర్థుల నుంచి 2025-26 విద్యా సంవత్సరానికి దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు జిల్లా అదనపు కలెక్టర్ కదీవరన్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. అభ్యర్థులు యూజీసీచే గుర్తించిన విద్య సంస్థ నుంచి "లా" కోర్స్‌లో ఉత్తీర్ణులై ఉండాలని, అభ్యర్థులు లేదా వారి కుటుంబంలో ఎవరైనా గతంలో ఈ ఉచిత శిక్షణ పొంది ఉండరాదని పేర్కొన్నారు. బార్ కౌన్సిల్‌లో పేరు నమోదు చేసుకుని ఉండాలని తెలిపారు. బీసీ-ఏ (1), బీసీ-బీ (2), బీసీ-డీ (1) మొత్తం నలుగురు అభ్యర్థులను ఎంపిక చేస్తామని తెలిపారు. అర్హులైన అభ్యర్థులు తమ దరఖాస్తులను ఉపసంచాలకులు, వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ, హైదరాబాద్ జిల్లా 4వ అంతస్తు, స్ఫూర్తి భవనం, గ్లోబల్ హాస్పిటల్ పక్కన, లక్డీకాపూల్, హైదరాబాద్ అనే అడ్రస్‌కు ఆగస్టు 10వ తేదీ సాయంత్రం 5గంటల వరకు అందజేయాలని పేర్కొన్నారు. అభ్యర్థులు తమ వివరాలతో పాటు పాస్ పోర్ట్ సైజు ఫొటో, కులం, ఆదాయ ధ్రువీకరణ పత్రంతో పాటు సర్టిఫికెట్స్ జీరాక్స్ కాపీలను జత చేయాలని సూచించారు.

గుడిలో 'బ్రహ్మకమలం'

షాపూర్‌నగర్, జూలై 26(ఆంధ్ర జ్యోతి): హిమాలయాల్లో కనిపించే అరుదైన బ్రహ్మకమలం పుష్పాలు గుడికి వచ్చే భక్తును విశేషంగా ఆకర్షిస్తున్నాయి. గాజుల రామారం డివిజన్ శ్రీరామ్‌నగర్‌లోని శివమార్కండేయస్వామి ఆలయంలో నాలుగు రోజులుగా సాయంత్రం 7 నుంచి 9 గంటల మధ్య ఎంతో పవిత్రమైన పుష్పాలు వికసిస్తున్నాయని భక్తులు చెప్తున్నారు. ఒక్కో మొక్క నుంచి 10-15 వరకు బ్రహ్మకమలం పువ్వులు వికసిస్తున్నాయి. గుడికి వచ్చే భక్తులు పోటీ తిలకించి తరిస్తున్నారు.





గుంతల్లో మొక్కలు నాటి నిరసన తెలుపుతున్న బీజేపీ నాయకులు

అవినీతికి అడ్డాగా నిజాంపేట కార్పొరేషన్

●బీజేపీ నేత భిక్షపతి యాదవ్

నిజాంపేట, జూలై 26 (ఆంధ్రజ్యోతి) : నిజాంపేట మున్సిపల్ కార్పొరేషన్‌లోని రోడ్లపై ఏర్పడిన గుంతల్లో బీజేపీ నాయకులు మొక్కలను నాటి నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా నిజాంపేట బీజేపీ అధ్యక్షుడు భిక్షపతి యాదవ్ మాట్లాడుతూ, కార్పొరేషన్‌లో పెరిగిన జనాభాకు అనుగుణంగా మౌలిక సదుపాయాలు కల్పించడంలో అధికారులు నిర్లక్ష్యం చేస్తున్నారన్నారు. అంబేడ్కర్ విగ్రహం వద్ద రోడ్డుపై ఏర్పడిన గుంతల్లో పార్టీ నాయకులతో కలిసి మొక్కలను నాటి నిరసన తెలిపారు. నిజాంపేటలోని వైకుంఠ ధామం నుంచి అంబేడ్కర్ విగ్రహం వరకు రోడ్లకు మరమ్మతులు చేయకపోవడంతో గుంతలు ఏర్పడ్డాయని, వాహనదారులు తరచూ ప్రమాదాలకు గురవుతున్నారని అన్నారు. నిజాంపేట మున్సిపల్ కార్పొరేషన్ అంటేనే కబ్జాలకు, అవినీతికి అడ్డాగా మారిందని, అధికారులు ప్రజల సమస్యలను పట్టించుకోవడం లేదని భిక్షపతి యాదవ్ ఆరోపించారు. నాగరాజు, ప్రసాద్‌రాజు, నరేందర్‌చౌదరి, వెంకట్ పాల్గొన్నారు.

సిరులు కురిపించే 'శ్రీగంధం'

పేట్‌బషీరాబాద్, జూలై 26(ఆంధ్రజ్యోతి): అత్యధిక లాభాలు పొందడానికి ఏకైక మార్గం శ్రీగంధం మొక్కలు పెంచడం అని జీవవైవిధ్య శాస్త్రవేత్తలు అంటున్నారు. శ్రీగంధం మొక్కలు పెంచేందుకు ఆసక్తి ఉన్న రైతులకు తెలంగాణ అటవీశాఖ ఆధ్వర్యంలో శిక్షణా కార్యక్రమం నిర్వహించి సాగుపద్ధతులు, ఇతర అంశాలపై అవగాహన కల్పించారు. ఆయుర్వేదంలో ఉపయోగించే ఔషధాల్లో శ్రీగంధం ఒకటి. శ్రీగంధం మొక్కల్లో ఎన్నో ఔషధ గుణాలు దాగి ఉండడం వల్ల ఈమొక్కకు ఎంతో ప్రాధాన్యత ఉంది. ఈ మొక్కను సౌందర్య ఉత్పత్తులు, అగరబత్తీలు, వివిధ రకాల పర్‌ఫ్యూమ్స్‌లో ఎక్కువగా ఉపయోగిస్తారు. ఈనేపథ్యంలో రైతులు శ్రీగంధం సాగుకు మొగ్గు చూపుతు న్నారన్నారు. తెలంగాణ ప్రభుత్వం శ్రీగంధం సాగుకు ప్రోత్సాహం అందిస్తోందని, శ్రీగంధం మొక్కలు సిద్దిపేట జిల్లా ములుగులోని ఫారెస్టు రీసెర్చ్ సెంటర్‌తో పాటు దూలపల్లిలోని అటవీశాఖ పరిశోధనా కేంద్రంలోనూ అందుబాటులో ఉన్నాయని, ఒక మొక్కకు రూ. 25 చెల్లించి తీసుకెళ్లాని శాస్త్రవేత్తలు సూచిస్తున్నారు. ఆసక్తి ఉన్న రైతులు 8500771349, 9703433429, 9440815592 నంబర్లలో సంప్రదించాలని కోరారు.



దూలపల్లిలోని అటవీశాఖ పరిశోధనా కేంద్రంలో అమ్మకానికి సిద్ధంగా ఉన్న శ్రీగంధం మొక్కలు



గొడుగుల సాయంతో వెళ్తున్న మహిళలు



వర్షంలో తడుస్తూ వెళ్తున్న ద్విచక్ర వాహనదారులు

వర్షంలో తప్పని తిప్పలు!

నిజాంపేట, జూలై 26(ఆంధ్రజ్యోతి): వారం రోజులుగా ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాలకు కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలోని ప్రజలు నానా అవస్థలు పడుతున్నారు. విద్యార్థులు, ఉద్యోగులు, వ్యాపారులు, కార్మికులు, పోలీసులు, వివిధ వృత్తుల వారు వర్షంలో తిప్పలు పడుతూనే తమ దైనందిన పనులకు హాజరవుతున్నారు. కొందరు గొడుగుల సహాయంతో వెళ్తుండగా, మరికొందరు జర్కిన్లు వేసుకొని వెళ్తున్నారు. వాహనదారులు ట్రాఫిక్ జామ్‌ల్లో చిక్కుకొని అవస్థలు పడుతున్నారు. ఎడతెరి లేని వర్షాలకు ఇలా ప్రజలు పడుతున్న పాట్లు వర్ణనాతీతం.



వర్షంలో తడుస్తూ వెళ్తున్న యువతులు



గొడుగు వేసుకొని పరుగు తీస్తూ..

5 లక్షల మంది పేదలకు ఇళ్లు : మంత్రి శ్రీధర్‌బాబు

అబ్దుల్లాపూర్‌మెట్, జూలై 26 (ఆంధ్రజ్యోతి): ప్రభుత్వం 5 లక్షల మంది పేదలకు ఇళ్లు కట్టించేందుకు సిద్ధంగా ఉందని ఐటీ శాఖ, రంగారెడ్డి జిల్లా ఇన్‌చార్జి మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు అన్నారు. నగర శివారు పెద్దఅంబర్‌పేట్‌లోని తారా కన్వెన్షన్‌లో ఏర్పాటు చేసిన కొత్త రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమానికి మంత్రి శ్రీధర్‌బాబుతో పాటు ప్రభుత్వ చీఫ్‌విప్ పట్నం మహేందర్‌రెడ్డి, ఎమ్మెల్యే మల్‌రెడ్డి రంగారెడ్డి, కలెక్టర్ నారాయణరెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా అబ్దుల్లాపూర్‌మెట్ మండలం, పెద్దఅంబర్‌పేట్ మున్సిపాలిటీ పరిధిలోని 10,050 మంది లబ్ధిదారులకు మంజూరీ అయిన కొత్త రేషన్ కార్డులను మంత్రి చేతుల మీదుగా పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో రోడ్డు డెవలప్‌మెంట్ కార్పొరేషన్ చైర్మన్ మల్‌రెడ్డి రాంరెడ్డి, గడ్డిఅన్నారం మార్కెట్ కమిటీ చైర్మన్ చిలుక మదుసూధన్‌రెడ్డి, తహసీల్దార్ సుదర్శన్‌రెడ్డి, అధికారులు పాల్గొన్నారు.



లబ్ధిదారులకు రేషన్ కార్డులను పంపిణీ చేస్తున్న మంత్రి శ్రీధర్‌బాబు, చీఫ్‌విప్ మహేందర్‌రెడ్డి, ఎమ్మెల్యే మల్‌రెడ్డి రంగారెడ్డి, కలెక్టర్ నారాయణరెడ్డి తదితరులు

పారిశుధ్య కార్మికుల సేవలు వెలకట్టలేనివి: ఎమ్మెల్యే

పేట్‌బషీరాబాద్, జూలై 26 (ఆంధ్రజ్యోతి) : పారిశుద్ధ కార్మికుల సేవలు కట్టలేనివని ఎమ్మెల్యే కేపీ వివేకానంద్ అన్నారు. జీడిమెట్ల డివిజన్ పేట్‌బషీరాబాద్ ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో కుత్బుల్లాపూర్ సర్కిల్‌లో పని చేసే పారిశుద్ధ కార్మికులకు ఆయన రక్షణ పరికరాల కిట్లను పంపిణీ చేశారు. పరిసరాల పరిశుభ్రతతో ప్రజలంతా ఆరోగ్యంగా ఉండేలా కార్మికులు చూస్తున్నారని, కరోనా వంటి విపత్కర సమయంలో తమ ప్రాణాలను లెక్క చేయకుండా సేవలందించారని ఎమ్మెల్యే అన్నారు. కార్యక్రమంలో సర్కిల్ ఉప కమిషనర్ నర్సింహ, ఏఎంహెచ్‌ఓ కవిత, ఎస్‌ఎఫ్‌ఐలు పాల్గొన్నారు.



పారిశుద్ధ కార్మికులకు కిట్లను పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే వివేకానంద్



అవార్డ్స్ అందుకున్న వారితో సత్యవోలు రాంబాబు తదితరులు

ఘనంగా గేమ్‌ఛేంజర్ అవార్డుల ప్రదానోత్సవం

నిజాంపేట, జూలై 26 (ఆంధ్రజ్యోతి) : విశ్వగురు వరల్డ్ రికార్డ్స్ ఆధ్వర్యంలో శనివారం బాచుపల్లిలో గేమ్‌ఛేంజర్ అవార్డుల ప్రదానోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. సంస్థ సీఈఓడాక్టర్ సత్యవోలు రాంబాబు అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో ముఖ్య అతిథిగా తెలంగాణ హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ అలిశెట్టి లక్ష్మీనారాయణ హాజరయ్యారు. కార్యక్రమానికి గౌరవ అతిథులుగా డాక్టర్లు రాజగోపాల్‌రెడ్డి, ఎంఆర్‌ఎస్ రాజు, జీవీఎస్‌కె కిషోర్‌కుమార్, ఈ వెంట్ చైర్మన్ విజయ్‌కుమార్,కో- చైర్‌పర్సన్‌గా సత్యవోలు పూజి వ్యవహరించారు. గేమ్‌ఛేంజర్ జాతీయ అవార్ అందుకున్న వారిలో తెలంగాణ రాష్ట్ర ఆయూష్ డైరెక్టర్ డాక్టర్ పెరుగు శ్రీకాంత్‌బాబు,ఏపీ ఫారెస్ట్ అకాడమీ డైరెక్టర్ బిజ విజయ్‌కుమార్, తెలంగాణ సెట్విన్ ఎండీ కె. వేణు గోపాల్‌రావు, ఇంటలిజెన్స్ ఏసీపీ రాజీవ్‌రెడ్డి, సీఎం ప్రజావాణి సీపీఆర్‌ఓ రవి ప్రతాప్, పబ్లిక్ హెల్త్ డైరెక్టర్ ప్రత్యేక అధికారి రవి తేజ, కె.త్రివిక్రమ్‌లతో పాటు మరో పది మంది ఉన్నారు. రాష్ట్ర స్థాయిలో రైతు పిచ్చుకల వెంకట నారాయణ, న్యాయవాది చంద్రగిరి రాధాకుమారి, జర్నలిస్టు సురేష్‌కుమార్‌నీలిమ చలసాని, శ్రీకీర్తి, దిలీప్‌కుమార్ తదితరులు అవార్డులను అందుకున్నారు. చేతి రాతతో బైబిల్ రాసిన ప్రస్నత బాబుకు ఈ సందర్భంగా విశ్వగురు అవార్డ్ అందజేశారు.

రోడ్డుపై నిలిచిన నీరు తొలగింపు

గాజులరామారం, జూలై 26 (ఆంధ్రజ్యోతి) : ఐదు రోజులుగా కురుస్తున్న వర్షాలకు గాజులరామారం డివిజన్, చిత్తారమ్మ ఆలయం వెనుక వైపు ఉన్న ప్రధాన రోడ్డు మోకాలు లోతు వర్షపు నీటితో నిండి పోయింది. ఈ విషయాన్ని స్థానికులు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు సిద్ధనోళ్ల సంజీవరెడ్డి దృష్టికి తీసుకు రాగా , ఆయన హైడ్రా సిబ్బందిని పిలిపించి రోడ్డుపై నిలిచిన నీటిని తొలగించారు. దీంతో ఈ మార్గంలో వెళ్లే ప్రయాణికులు, వాహనదారులు హర్షం వ్యక్తం తెలిపారు.



రోడ్డుపై నిలిచిన నీటిని తొలగిస్తున్న హైడ్రా సిబ్బంది

'డబుల్' ఇళ్ల స్కామ్‌లో ఇద్దరు నిందితుల అరెస్ట్

●నకిలీ అలాట్‌మెంట్ లెటర్లు, కారు, ల్యాప్‌టాప్, కంప్యూటర్ సీజ్

జీడిమెట్ల,జూలై26(ఆంధ్రజ్యోతి): కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలో డబుల్ బెడ్రూమ్ ఇళ్లు ఇప్పిస్తానని మోసానికి పాల్పడిన కేసులో బీఆర్‌ఎస్ నాయకుడు శ్రీధర్‌ముదిరాజ్, అతనికి సహకరించిన మరో వ్యక్తిని జీడిమెట్ల పోలీసులు అరెస్ట్ చేసి రిమాండ్‌కు త రలించారు. వీరివద్ద నుంచి నకిలీ అలాట్‌మెంట్ లెటర్లు, కారు, ల్యాప్‌టాప్, కంప్యూటర్, వెబ్‌కెమెరా, స్కానర్, రెండు ఫోన్లను స్వాధీనం చేసుకున్నారు. బాలానగర్ ఏసీపీ పి.నరేష్‌రెడ్డి విడుదల చేసిన పత్రికా ప్రకటన ప్రకారం.. సుచిత్ర ప్రాంతంలోని గోదావరి హోమ్స్‌కు చెందిన గడ్డం శ్రీధర్‌ముదిరాజ్ తాను బీఆర్‌ఎస్ పార్టీ లో పని చేస్తున్నానని, కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే అనుచరుడినని చెప్పుకుంటూ స్థానికులను మోసం చేశాడు. తనకు అనేక మంది నాయకులు తెలుసని, డబుల్ బెడ్రూమ్ ఇళ్లు ఇప్పిస్తానని నియోజకవర్గంలోని అనేక మంది నుంచి పెద్దఎత్తున డబ్బులు వసూలు చేశాడు. అంతేకాకుండా జియోలో ఉద్యోగం చేస్తున్న ప్రదీప్ ప్రసాద్ అనే వ్యక్తి సాయంతో డబుల్ బెడ్రూమ్ ఇళ్ల నకిలీ అలాట్‌మెంట్ లెటర్లు తయారు చేయించి, వాటిని అసలైన పత్రాలుగా అందజేశాడు. చివరకు మోసపోయామని గ్రహించిన బాధితులు సంవత్సరాల తరబడి తిరిగినా శ్రీధర్‌ముదిరాజ్ వారికి డబ్బులు తిరిగి ఇవ్వలేదు. దీంతో కె.మల్లేశ్వరి అనే బాధితురాలు జీడిమెట్ల పోలీసులకు ఈనెల 23న ఫిర్యాదు చేశారు. కేసునమోదు చేసిన పోలీసులు శ్రీధర్ ముదిరాజ్, ప్రదీప్‌ప్రసాద్‌లను శనివారం అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించారు.



అరెస్ట్ అయిన శ్రీధర్, ప్రదీప్‌ప్రసాద్, స్వాధీనం చేసుకున్న కంప్యూటర్

దోమలతో జర జాగ్రత్త!

ఇంటి ఆవరణల్లో నీరు నిలువకుండా చూసుకోవాలి

ఆంధ్రజ్యోతి ఇంటర్వ్యూలో డీసీ మల్లారెడ్డి





జగద్గిరిగుట్టలోని వాటర్ ట్యాంక్‌లో దోమల నివారణ మందు చల్లిస్తున్న డీసీ మల్లారెడ్డి

కుత్బుల్లాపూర్, జూలై 26 (ఆంధ్రజ్యోతి) : డెంగ్యూ, మలేరియా వంటి విష జ్వరాలు ప్రబలే ఆస్కారమున్నందున దోమలతో జర జాగ్రత్తగా ఉండాలని గాజులరామారం సర్కిల్ ఉప కమిషనర్ మల్లారెడ్డి సూచించారు. వర్షాకాలం నేపథ్యంలో శుక్రవారం ఆయన 'ఆంధ్రజ్యోతి'కి ఇచ్చిన ప్రత్యేక ఇంటర్వ్యూలో పలు సూచనలు చేశారు.

ఆంధ్రజ్యోతి : వర్షాకాలం ప్రారంభం నేపథ్యంలో సీజనల్ వ్యాధులపై ప్రజలను ఏవిధంగా అప్రమత్తం చేస్తున్నారు.?

డీసీ : సీజనల్ వ్యాధులు, ప్రధానంగా డెంగ్యూ, మలేరియా వంటి రోగాలు దరి చేరకుండా ఉండేందుకు ప్రజలు దోమలు వృద్ధి చెందకుండా చూసుకోవాలి.

ఆంధ్రజ్యోతి : దోమలు ఏ విధంగా పెరుగుతాయి. నివారణకు ఏం చేయాలి?

డీసీ : ఇంటి ఆవరణతో పాటు పరిసరాల్లో ఖాళీ వాటర్ బాటిళ్లు, చెట్లు, పూల కుండీలు, టైర్లు, కొబ్బరి బొండాలు, పాత కుండలు వంటివి పడి ఉంటే వాటిలో వర్షం చేరుతుంది. వారం రోజులు ఆ నీరు నిల్వ ఉంటే అందులో దోమలు వృద్ధి చెంది ప్రజలను కుడతాయి. తద్వారా. డెంగ్యూ, మలేరియా వంటి రోగాలు వస్తాయి. కావును ఖాళీ వస్తువుల్లో నీటి నిల్వలు ఉండకుండా చూసుకోవాలి.

ఆంధ్రజ్యోతి : దోమల నివారణకు ఎంటమాలజీ విభాగం ఏం చేస్తోంది ?

డీసీ : గాజులరామారం సర్కిల్ పరిధిలో దోమల నివారణకు ఎంటమాలజీ విభాగం ఆధ్వర్యంలో ప్రత్యేక అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నాం. 4 డివిజన్లకు ఏఈ, నలుగురు సూపర్‌వైజర్ల పర్యవేక్షణలో 57 మంది.. ఒకొక్కరికి ప్రతి రోజూ 150 ఇళ్ల చొప్పున యాంటీ లార్వా ఆపరేషన్ కార్యక్రమాలను చేపడుతున్నాం. ప్రతి ఇంటికీ వెళ్లి నీటి నిల్వలున్న చోట దోమలు వృద్ధి చెందకుండా మందులు చల్లడం, దోమలున్న ప్రాంతాల్లో సాయంత్రం 2 ఆటోలు లేదా 8 ద్విచక్రవాహనాలతో ఫాగింగ్ చేస్తున్నాం.

ఆంధ్రజ్యోతి: డెంగ్యూ పాజిటివ్ వస్తే ఎలాంటి చర్యలు తీసుకుంటున్నారు.?

డీసీ : ఎంటమాలజీ సిబ్బంది ప్రతి ఇంటికీ వెళ్లి దోమల నివారణ మందులను చల్లడంతో పాటు ప్రతి ఇంట్లో ఎవరైనా అనారోగ్యానికి గురైతే తక్షణమే స్థానిక వైద్యశాలకు తరలించి పరీక్షలు చేయడంతో పాటు నివారణ బాధ్యతలను మేమే తీసుకుంటాం. అవసరమైన వారికి దగ్గరుండి చికిత్సలు చేయిస్తాం.

ఆంధ్రజ్యోతి : దోమల నివారణకు ఇంకేమైనా మార్గాలున్నాయా ?

డీసీ : ప్రతి ఒక్కరూ ఫ్రైడే-డ్రైడే కార్యక్రమాన్ని నిర్వహించాలి. వారంలో ఒక్కసారైనా ప్రతి ఒక్కరూ తమ ఇంటి ఆవరణతో పాటు ఇంటి వెలుపల ఉన్న ఖాళీ వస్తువుల్లో నీరు నిల్వకుండా చర్యలు తీసుకోవాలి.



వేంకటేశ్వరనగర్ నుంచి కుత్బుల్లాపూర్ సర్కిల్ ఆఫీసు రోడ్డులో జరుగుతున్న బాక్స్‌డ్రైన్ పనులు

నత్తనడక పనులతో పొంచి ఉన్న ముప్పు

కుత్బుల్లాపూర్, జూలై 26 (ఆంధ్రజ్యోతి): కుత్బుల్లాపూర్ డివిజన్ పరిధిలోని వేంకటేశ్వరనగర్ నుంచి కుత్బుల్లాపూర్ సర్కిల్ కార్యాలయం రోడ్డులో చేపట్టిన బాక్స్ డ్రైన్ నిర్మాణ పనులు నత్తకడకన సాగుతున్నాయి. సగం వరకు రోడ్డును తవ్వి నిర్మాణం చేస్తుండటంతో మిగతా రోడ్డుపై రాకపోకలు సాగించేందుకు వాహనదారులు ఇబ్బందులు పడుతున్నారు. ఇటీవల కురుస్తున్న వర్షాలతో బాక్స్ డ్రైన్ కోసం తవ్విన గోతుల్లో నీరు చేరింది. వాహనదారులు అదుపు తప్పి ఆ గోతుల్లో పడిపోయేందుకు అవకాశముందని స్థానిక ప్రజలు భయపడుతున్నారు. అధికారులు స్పందించి త్వరితగతిన పనులు పూర్తయ్యేందుకు చర్యలు తీసుకోవాలని స్థానికులు, వాహనదారులు కోరుతున్నారు.



మేళాలోని ఉత్పత్తులను పరిశీలిస్తున్న కమిషనర్ కృష్ణారెడ్డి, వైద్యులు

పొదుపు సంఘాల ఉత్పత్తులను మేళాల్లో ప్రదర్శించాలి

పేట్‌బషీరాబాద్, జూలై 26 (ఆంధ్రజ్యోతి) : పొదుపు సంఘాల మహిళలు తాము తయారు చేసిన ఉత్పత్తులను మేళాల్లో ప్రదర్శించాలని కొంపల్లి మున్సిపల్ కమిషనర్ కృష్ణారెడ్డి అన్నారు. కొంపల్లి పురపాలక సంఘంలో చేపట్టిన 100 రోజుల కార్యక్రమంలో భాగంగా శనివారం మల్టీ పర్పస్ ఫంక్షన్‌హాల్‌లో మెప్మా ఆధ్వర్యంలో స్వయం సహాయక సంఘాలు, మహిళా సభ్యులు తయారు చేసిన ఉత్పత్తులను ప్రదర్శించారు. అలాగే ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహించారు. వైద్య శిబిరంలో పురంపాలక సంఘంలో పని చేస్తున్న ఉద్యోగులకు, కార్మికులకు సురక్షా, శ్రీకార్ ఆస్పత్రి ఆధ్వర్యంలో వైద్య పరీక్షలు నిర్వహించి, అవసరమైన మందులు అందజేశారు. మహిళా సభ్యులు ప్రదర్శించిన ఉత్పత్తులను కమిషనర్ కృష్ణారెడ్డి, వైద్యులు శ్రీధర్, శరత్, సందీప్ రాజు, సురేష్, కృష్ణసాయి, సౌమ్య, పూజిత,గౌతమ్, దీప్తి పరిశీలించి అభినం దించారు. కార్యక్రమంలో ఈఈ తిరుపతి రావు, ఆర్‌ఐ రాజు మెప్మా అధికారులు ఉమేష్, పద్మావతి, సౌమ్యా, వివిధ విభాగాల అధికారులు పాల్గొన్నారు.

గుర్తు తెలియని మృతదేహం లభ్యం

పేట్‌బషీరాబాద్, జూలై 26 (ఆంధ్రజ్యోతి): గుర్తు తెలియని మృతదేహం లభ్యమైన ఘటన పేట్‌బషీరాబాద్ పోలీస్ స్టేషన్ పరిధిలో శనివారం జరిగింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. 50 నుంచి 55 సంవత్సరాల వయస్సు గల గుర్తు తెలియని వ్యక్తి కొంపల్లిలోని పిల్లర్ నెం. 18 వద్ద మృతి చెంది ఉండడగా గమనించిన స్థానికులు 100 డయల్‌కు సమాచారం ఇచ్చారు. పోలీసులు ఘటనా స్థలానికి వెళ్లి మృతుడి వివరాల కోసం స్థానికులను విచారించగా, ఎలాంటి ఫలితం లేదు. దీంతో గుర్తు తెలియని వ్యక్తి మృతిగా కేసు నమోదు చేసి, మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం గాంధీ ఆస్పత్రికి తరలించారు. మృతుడి ఒంటిపై బ్లూకలర్ ఫ్యాంట్, బ్లూకలర్ షర్టు ఉన్నాయి. మృతుడి సంబంధీకులు ఎవరైనా ఉంటే ఫోన్ నం. 9949068960ను సంప్రదించాలని పోలీసులు కోరారు.



గుర్తు తెలియని మృతదేహం